


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం| 23 నవంబరు 2025

పేజీలు 8

### పొదుపు మహిళలకు

# రూ.66లక్షలు టోకరా

- మెప్మాలో ఆర్పీల పై హెచ్చుమీరుతున్న వేధింపులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తామనే నెపంతో జిల్లాలోని పొదుపు మహిళల నుండి వసూలు చేసిన రూ.66లక్షలకు మెప్మా అధికారులు టోకరా వేశారని, ఆ డబ్బును తక్షణమే మహిళలకు చెల్లించాలని ఈ మోసానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి మెప్మా ఆర్పీల సంఘం, పొదుపు లక్ష్మి గ్రూపుల సమన్వయ కమిటీ ఆద్వర్యంలో కర్నూలులో నిర్వహిస్తున్న నిరవధిక నిరసన శిబిరం రెండోరోజు శనివారం కూడా ఉద్రిక్తంగా కొనసాగింది. ఏపి మెప్మా ఆర్పీల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో ఎండి అంజిబాబు మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణ బాధ్యతను సమర్థవంతంగా చేపట్టలేక చేతులెత్తేసిక మెప్మా పీడి, ఐబీల నిర్లక్ష్యం వల్లే మహిళా మార్ట్ మూతబడిందని దీనికి వారే బాధ్యత వహించాలన్నారు.

మిగతా 2లో



నిరసన తెలియజేస్తున్న ఆర్పీ సంఘాలు

### ఆరోపణలు నిరూపిస్తే

# ఆస్తులు రాసిస్తా



విజయ పాల డెయిరీ ఛైర్మెన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

- లేదంటే అఖిలప్రియ రాజీనామా చేయాలి
- డెయిరీ నుండి తీసుకున్న రూ.1.3 కోట్లు కట్టండి
- విజయ డెయిరీ ఛైర్మెన్ ఎస్.వి.జగన్‌మోహన్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** విజయ డెయిరీకి చెందిన 35 ఎకరాల భూమినితాను రిజిష్టర్ చేయించుకున్నట్లు ఆళ్లగడ్డ తెదేపా నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే తన ఆస్తులన్నింటిని వారికి ధారదత్తం చేసేందుకు సిద్ధమని, నిరూపించకపోతే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పదవికి రాజీనామా చేస్తారా? అని విజయ డెయిరీ ఛైర్మన్ ఎస్వి జగన్మోహన్‌రెడ్డి సవాల్ చేశారు. శనివారం కర్నూలులో విజయడెయిరీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ డెయిరీకి చెందిన సెంటు భూమిని తన పేరు మీద లేదా తన బంధువుల పేరు మీద రిజిష్టర్ చేయించినట్లు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. దేవాలయం లాంటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనపై పలు ఆరోపణలు చేశారని, వాటిలో ఒక్కటీ నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆమె చేసిన ఒక్కో ఆరోపణకు ఆయన సవివరంగా సమాధానం ఇచ్చారు. డెయిరీ ఛైర్మన్‌గా భూమా నారాయణరెడ్డి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి డైరెక్టర్లుగా ఉన్న జగత్ పాల సొసైటీకి విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తామంటూ ఈ సంస్థ నుండి కోటి రూపాయలు తీసుకున్నారని, అంతకు ముందు 27లక్షలు కూడా తీసుకున్నారని, ఇది తీసుకుని దాదాపు నాలుగేళ్లు అవుతోందని, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కట్టలేదని, ఇది కాదా మీ అవినీతి? అని ఆయన ప్రశ్నించారు. తీసుకున్న డబ్బులు చెల్లించాలంటూ నోటీసులు ఇచ్చినా ఎమ్మెల్యే, ఆమె సోదరుడు స్పందించడం లేదని ఆయన చెప్పారు. రైతు కేంద్రంగా నిర్వహిస్తోన్న సంస్థను మోసం చేస్తే అది రైతును మోసం చేసినట్లేనని గుర్తుంచుకోవాలని ఆయన ఆవేశంగా చెప్పారు. విజయ డెయిరీ నుండి 30శాతం పాలను జగత్ పాలసొసైటీకి తరలించుకు పోయారని ఆయన ఆరోపించారు. 2016 నుండి విజయ డెయిరీ పార్లర్లలో, ఏజెంట్ల వద్ద జగత్ పాలను అమ్మించారని ఆయన చెప్పారు. తాను ఛైర్మన్ అయ్యేనాటికి ఏడాదికి 50లక్షల రూపాయల ఆదాయం ఉన్న విజయ డెయిరీ ఇప్పుడు ఏడాదికి 15 కోట్ల రూపాయల ఆదాయంలోకి వచ్చిందని, ఇదేనా అవినీతి అని

మిగతా 2లో

### బాటతాండాలో

# వీధి కుక్కల బెడద

- ఒకేరోజు ముగ్గురుని కరిచిన వీధి కుక్కలు
- పట్టించుకోని అధికారులు



కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి

**తుగ్గలి,మేజర్ న్యూస్** :మండల పరిధిలోని బాటతాండాలో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడం జరిగింది. దీంతో శనివారము ముగ్గరికి వీధి కుక్కలు కరచడంతో గిరిజనులు భయాందోళనకు గురి అవుతున్నారు. బాట తండాలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు

మిగతా 2లో

### చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు

# తల్లిలాంటి ప్రేమను పంచాలి

- తాజా కాయగూరలు,విలువలతో కూడిన విద్యనందించాలి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



సిడిపిఓలు, సూపర్‌వైజర్లతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లిలాంటి ప్రేమను పంచాలని సిడిపిఓ, సూపర్‌వైజర్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అపార్ ఐడి, అభా ఐడి, ఫ్రీ స్కూల్స్ అటెండెన్స్ తదితర అంశాలపై సీడిపిఓలు, సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని

మిగతా 2లో

# విద్యార్థినీ ఆశలపై నీళ్లు ..

- అర్హత ఒకరికి, ఎంపిక మరొకరికి
- విస్మయం చెందుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థిని కుటుంబం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా శాసనసభలో ప్రస్తావించాలనే ఉద్దేశంతో ఉన్న విద్యార్థిని ఆశలపై అధికారులు నీళ్లు పోశారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే మండల స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో మొదటి, రెండు, మూడు స్థానాలలో నిలిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి మొదటి, రెండు మూడు స్థానాల్లో విద్యార్థుల వివరాలను ఎంఈఓ లు నంద్యాల జిల్లా డిఈఓ కార్యాలయానికి పంపారు.ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఆర్. నాగమోక్షిత

మిగతా 2లో



నాగమోక్షితకు బహుమతి ప్రధానం చేస్తున్న ఎంఈఓ (ఫైల్ ఫోటో )

# ఆరోపణలు నిరూపిస్తే ఆస్తులు రాసిస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నిలదీశారు. 180 కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న సంస్థను 350 కోట్ల రూపాయలకు చేర్చామని ఆయన చెప్పారు. 1989లో దివంగత ఎన్టీఆర్ ప్రారంభించిన విజయ డె యిరీ శిలాఫలకం తొలగించారని అఖిలప్రియ మాట్లాడుతున్నారని, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు వీలుగా శిలాఫలకం పక్కన పెడితే వారే దాన్ని మురికికాలువపై పెట్టి ఫోటోలు తీసి నానా రభస చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో దివంగత ఎన్టీఆర్ విగ్రహం డెయిరీ ఆవరణలో ఏర్పాటు చేయలేకపోయారని, తాను ఏర్పాటు చేయించానని ఆయన చెప్పారు. తాను చైర్మన్ అయిన తర్వాత 180 మందికి ఉద్యోగాలు ఇప్పించానని, వారిలో ఒక్కరితోనైనా ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తారా? అని ఆయన నిలదీశారు. విజయ డెయిరీ పాలలో కల్తీ జరుగుతోందని చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ శ్రీశైలం ఆలయానికి విజయ డెయిరీ నుండి ఇప్పటి వరకు పాలు సరఫరా అవుతున్నాయని, వారు ఎప్పటికప్పుడు తనిఖీ చేయించుకునే పాలను కొంటున్నారని, ఆ మేరకు ఫుడ్ సేఫ్టీ ఇచ్చిన నివేదికలు తమ వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. 2018 నుండి పౌడర్ తయారు చేసే మిషనరీలు పని చేయడం లేదన్న విషయం తెలిసినా బయట ప్లాంట్ల వద్ద పొడి కోసం పాలను పంపిస్తూ అవినీతి చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారని ఆయన చెప్పారు. పాలను పొడిగా మార్చే మిషనరీలు ఏర్పాటు చేసుకునేందుకు 15 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని, ఇందులో 9 కోట్ల రూపాయలను ప్రభుత్వం నుండి ఇప్పిస్తే డెయిరీ నుండి మిగిలిన డబ్బు ఖర్చు చేసి కొత్త మెషనరీ ఏర్పాటు చేసుకుంటామని మంత్రులు నిమ్మల రామానా యుడు, టి.జి.భరత్‌కు తాము లేఖలు రాశామన్న ఆయన విలేకరులకు వాటిని చూపించారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారు తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విచారణకు ఆదేశించేలా ఎందుకు ప్రయత్నించరని ఆయన ప్రశ్నించారు. ఎన్ని విచారణలను ఎదుర్కొ నేందుకైనా తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. సొసైటీలకు ఎన్ని కలు జరుగుతున్న నేపథ్యంలో ఆళ్లగడ్డలో ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్న భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అధికారులను కిడ్నాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఆళ్లగడ్డ పరిధిలో 25 పాల సొసైటీలుండగా, ఇప్పటి వరకు ఒక్క సొసైటీకి కూడా నామినేషన్లు కూడా జరగకుండా అడ్డుపడుతున్నా రని, ఖాళీ పేపర్లపై, అగ్రిమెంట్లపై ఎన్నికల అధికారులతో సంతకాలు చేయించు కుని భయపెడుతున్నారని ఎస్వి జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలీసులు కూడా వారికి వంత పాడుతున్నారని, అలా చేస్తున్న అధికారులు మళ్లీ మా రోజులు వస్తాయన్న విషయం మరచిపోకూ డదని హెచ్చరించారు. డీజిల్ కొనుగోలులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల్లోనూ నిజం లేదని విజయ డెయిరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. డెయిరీ నిర్వహణ పారదర్శకంగా ఉందని ఆయన చెప్పారు.

# పొదుపు మహిళలకు రూ.66లక్షలు టోకరా

(మొదటి పేజీ తరువాయి)

**వేతనాలు ఇవ్వకుండా, యాప్‌లతో వేధింపులు :** ఆర్పీల సంఘం నాయకులు మాట్లాడుతూ అధికారులు తాము ఏ ఉద్దేశ్యంతో గ్రూపులు ఏర్పాటు చేశారో మరచిపోయి ఆర్పీలను కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోమని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల సమయపాలన లేకుండా ఒత్తిడికి గురై తీవ్ర మానసిక మనో వేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వకుండా, గౌరవ వేతనం పేరుతో రూ. 8వేలు ప్రకటించి అందులోనూ కేవలం రూ. 500ల నుండి రూ. 5వేల వరకు మాత్రమే వేతనాలు చెల్లించడం దారుణమన్నారు. రూ. 66లక్షలు వసూలు చేసి మహిళా మార్ట్‌ను దివాలా తీయించిన మెప్మా అధికారులు, ఈ సమస్యలను పరిష్కరించకుండా యాప్‌ల పేరుతో అవమానాలు, అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమీషనర్ మెప్పు కోసం మెప్మా జిల్లా అధికారులు ఆర్పీలను వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిధులతో పొదుపు గ్రూపులకు యూనిట్లు ఏర్పాటు చేసి ఆర్థిక స్వాలంబన కల్పిస్తే అసలైన లక్ష్యం నెరవేరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ పోరాటానికి ఆర్టీసి ఎస్ డబ్ల్యూ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జె దివాకర్, సిఐటియు నాయకులు ఎం గోపాల్, పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, పొదుపు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాటతాండాలో వీధి కుక్కల బెడద

(మొదటి పేజీ తరువాయి)

చేసినప్పటికీ సంబంధి త అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో గిరిజనలు వీధి కుక్కల కాటుకి గురి అవుతూ, అనారోగ్యాల పాలవుతూ, ఆసుపత్రుల కు వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. గిరిజనుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రచారాలు చేస్తున్నారే తప్ప గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గిరిజనులు ఆవేదన చెందు తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాట తండాలో వీధి కుక్కలు లేకుండా చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు తల్లిలాంటి ప్రేమను పంచాలి

(మొదటి పేజీ తరువాయి)

బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నోవేల కోట్ల రూపాయల తో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌళిక సదుపాయాలు ఉండాలని అంతేకాకుండా పరిసరాలతో పాటు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు తాజా కాయగూరలతో పాటు వారి వయస్సును బట్టి విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల నుంచి మూడేళ్ళ వయస్సు, మూడేళ్ళ నుంచి ఆరేళ్ళ వయస్సు ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు అనే వివరాలను సోమవారం సాయంత్రం నాటికి అందజేయాలని సిడిపిఓ, సూపర్‌వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సఖి వన్‌స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్య, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు తదితర అంశాలపై చర్చించారు.

# విద్యార్థినీ ఆశలపై నీళ్లు ..

(మొదటి పేజీ తరువాయి)

పట్టణంలోని మొదటి స్థానంలో , రెండవ స్థానంలో కోట కందుకూరు మోడల్ స్కూల్ కి చెందిన వెంకట హన్సిక, మూడవ స్థానంలో మోడల్ స్కూల్ కు చెందిన భరత్ కుమార్ మూడో స్థానంలో నిలిచారు. వీరి వివరాలను జిల్లా స్థాయికి పంపడం జరిగింది. ఇలాగే ఏడు నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రానికి 21 మంది వివరాలను పంపారు. కానీ ఉన్నట్టుండి మొదటి స్థానంలో ఉన్న విద్యార్థిని కాదని మూడవ స్థానంలో ఉన్న భరత్ కుమార్ ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడంపై నాగమోక్షిత కుటుంబ సభ్యులువిస్మయం వ్యక్తం చేశారు. తమ కుమార్తె విజయవాడలో జరిగే మాక్ అసెంబ్లీలో పాల్గొంటుందని ఎంతో సంబరపడితే తమ ఆశలపై అధికారులు నీళ్లు చల్లారని కుటుంబ సభ్యులువాపో యారు. పడకల గ్రామానికి చెందిన నాగమోక్షిత చిన్నప్పుడే తండ్రిని కోల్పోవడం జరిగింది. తల్లి సంరక్షణలో ప్రస్తుతం గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. నాగమోక్షిత చదువులో బాగా రాణిస్తోందని ఉపాధ్యాయులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఈకెవైసి చేయించుకోవాలి- పిడి లక్ష్మీనారాయణ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పని చేస్తున్న కూలీలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని పిడి లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని తంగడంచ, మండ్లెం గ్రామాల్లో ఎంపీడీఓ గోపీకృష్ణ ఆధ్వర్యంలో పండ్ల తోటలు, పూల తోటలు పరిశీలించారు. అనంతరం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల జాబితా నుంచి మరణించిన వారి పేర్లు, వివాహం చేసుకుని వెళ్లిపోయిన వారి పేర్లు తొలగించాలని అన్నారు. అవసరమైన వారికి జాబ్ కార్డు కల్పించి పనులు కల్పించాలని అన్నారు. పండ్లు, పూల తోటలు సాగు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్కరు రైతులు జాన్సన్, తిరుపాలు వలే పండ్లు, పూల తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి దాసు, ఏపీఓ రేష్మ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ రాములమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నరోషన్న, ఉపాధి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



పూల తోటను పరిశీలిస్తున్న అధికారులు

# మూగుమాన్ గుందిలో మూడు గడ్డి వాములు దగ్ధం

**హొళగుంద, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సమ్మతగేరి గ్రామపంచాయతీ పరిధిలోని మజర గ్రామమైన మూగుమాన్ గుంది గ్రామంలో శనివారం మూడు వరిగడ్డివాము లు దగ్ధం అయ్యాయి. గ్రామంలో నిలువ వేసుకున్న రామలింగ, గోపాల్,శివప్పలకు చెందిన మూడు గడ్డివాములు ప్రమాదవశా త్తుగా కాలి బూడిదయ్యాయి. దాదాపు 50 వేల రూపాయల నష్టం వాటిల్లిందని గ్రామ విఆర్ఓ నాగరాజ్ తాసిల్దార్ నిజాముద్దీన్ కు నివేదికను అందించారు. వెంటనే నష్టపోయా రని అందించాలని రైతులకు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



గడ్డివామి మంటలను ఆర్పుతున్న దృశ్యం

# శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి-డిఎస్పీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని రేవనూరు పోలీసు స్టేషన్‌ను డిఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై స్థానిక ఎస్సై భూపాలుడుని అడిగి తెలుసుకున్నారు. ఈ సంధ్భంగా డిఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసాంఘికకార్యకలాపాలు మట్కా, జూదం, నాటుసారా, తదితర వాటిని నిరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్పీ ప్రమోద్ కుమార్

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మహానంది, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నంద్యాల ఆర్ అండ్ బి డిఈఈ సురేష్ బాబు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డితో కలిసి డిఈఈ శనివారం మండలంలోని పలు రహదారులను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డిఈఈ రవిచంద్ర, జెఈ మునిస్వామి, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల పోలీసు స్టేషన్‌కు దక్కిన గౌరవం

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ పోలీసు శాఖను జిల్లా ఉన్నత పోలీసు అధికారులు ప్రశంస ప్రతాలతో అభినందించారు. శనివా రం జిల్లాలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన క్రైం మీటింగ్ నందు మండల ఎస్సై వేణుగోపాలరాజు కానిస్టేబుల్ భాస్కర్,సుధాకర్, మల్లికార్జునలను జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి ప్రశం సించారు.మండలంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ప్రతిభ కనబరిచి కేసును ఛేదించి 85గ్రాముల బంగారం 540 గ్రాముల వెండి రికవరీ చేసినందుకు గాను ఎస్సై వేణుగోపాలరాజు కానిస్టే బుల్ భాస్కర్,సుధాకర్,మల్లికార్జున లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలను అందించారు.



# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని సిఐటియు నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదానీలను లక్షల కోట్లకు అధిపతులుగా చేసేందుకు కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా, వేతనాలు పెంచకుండా చేస్తుందని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దేశంలోని కార్మికులను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ గౌస్, వెంకటలింగం, కార్మికులు,పాల్గొన్నారు.

## కేజీబీవీఅవినీతి ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్‌ను సస్పెండ్ చేయాలి

**-రుక్సానను బదిలీ లో భాగముగా వెంటనే రిలీవ్ కావాలి**

**- ప్రిన్సిపాల్ జ్యోతి కు బాధ్యతలను అప్పగించాలి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు కస్తూర్బా గాంధీ పాఠశాలకు ఇటీవల మద్ది కేర కేజీబీవీ పాఠశాల నుండి వచ్చినటువంటి ప్రిన్సిపల్ జ్యోతి కి వెంటననే అవినీతి కి పాల్పడిన రుక్సానా పర్వీన్ వెంటనే రిలీవ్ అయి, బాధ్యతలనుఅప్పగించివలెను. అలాగే జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు బదిలిని బేఖాతరు చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటన్న రుక్సానా పర్వీన్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ శునివారం పెద్దకడు బూరు గ్రామంలో కెజిబివి పాఠశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు బొగ్గుల సుధాకర్, సందీప్ మాట్లాడుతూ గతంలో రెండు సార్లు సస్పెండ్ అయిన కేజీబీవీ ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ విధులు నిర్వహిస్తూ ఇక్కడ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించక,సకలములో విధులకు హాజరు కాకుండా, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ వెంటనే రిలీవ్ కావాలి.బదిలీ అయినను రిలీవ్ కాకుండా వున్న రుక్సానా పర్వీన్ సస్పెండ్ చేయకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు డిఇఓ గారు కాలయాపన చేస్తే తక్షణమే విద్యార్థి సంఘాలు డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు ,ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు నరసప్ప, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మునగ నాటేలా రైతులకు అవగాహన కల్పించాలి




**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెలిమెల్ల, లింగాల గ్రామాల్లో పీడీ సూర్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మునగ ప్లాంటేషన్‌లో సోకు, పిట్స్, కంపోస్టు పిట్స్‌ను పరిశీలించారు. రైతులను మునగ నాటేలా ప్రోత్సహించి, ఎక్కువ ఎకరాల్లో పెంచేలా అవగాహన కల్పించాలన్నారు గ్రామంలో ఉన్న రైతులతోముఖాముఖి మాట్లాడారు.అలాగేగోకులం షెడ్ల లు, డిసెంబర్ 15లోపు నిర్మాణం పూర్తి చేయించాలన్నారు రైతులకు ప్రభుత్వం ఒకేసారి మొత్తం చెల్లింపును వారి ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. పశువులు ఉన్న ప్రతి రైతుకు కంపోస్టు తప్పనిసరిగా అందిం చాలన్నారు.ఎంసీసీ కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్లు, రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అన్ని పారామీటర్లలో పనితీరు మెరుగ్గా ఉండాలని, లేకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని పీడీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపిడీ జేసుదాసు, ఏపీవో జయంతి, ఈసీ గౌస్, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి,టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

**మేజర్ న్యూస్- చాగలమర్రి :** మండలం లోని మద్దూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారి పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదే మార్గంలో వెలుతున్న లారీని డీ కొన్న ఘటన శనివారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పిఆర్ఎల్ ట్రావెల్ బస్సు కడప వైపు నుంచి నంద్యాల వెలుతుండగా మద్దూరు మెట్ట సమీపానికి చేరుకోగానే అదే మార్గంలో వెలుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి డీ కొంది. డీంతో బస్సు డ్రైవర్ ప్రకాష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుని 108 లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఏమి కాకపోవడం తో ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా అంబాపురం ఆంజనేయ స్వామి వార్షికోత్సవం

**-హెూరాహెూరీగా బండలాగుడు పోటీలు**



**మేజర్ న్యూస్ - చాగలమర్రి :** మండలంలో ని మూడురాళ్ళపల్లె గ్రామ సమీపంలో వెలసిన అంబాపురం అభయాంజనేయ స్వామివార్షికోత్సవవేడుకలను శనివారం ఘనంగా నిర్వ హించారు. పురస్కరించు కొని రాష్ట్రస్థాయి వృషభరాజంల బండ లాగుడు పోటీలను పశుపోషకులు పులి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ డం జరిగింది.ఈ పోటీలను ఆల య కమిటీ పెద్దలు ప్రారంభించారు.ఈ పోటీలకు నంద్యాల, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల నుంచి 10జతల వృషభాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహు మతులు వరుసగా రూ 50వేలు,40 వేలు,30వేలు,20వేలు,,10వేలు,8వేలు,6 వేలు, 5వేలు,4వేల రూపాయల నగదు అందజేసారు. అంబాపురం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హెూమము, కోలాటాల భజన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు,ఆలయ నిర్వహకులు,బహుమతుల దాతలు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**మేజర్ న్యూస్ - చాగలమర్రి :** మండలం లోని పెద్దవంగలి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ (35) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సంతోష్ గత రెండు రోజులుగా మానసిక వ్యధతో గ్రామంలో తిరిగాడని స్థానికులు తెలిపారు. బావిలో శనివారం మృత దేహం బయట పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టమ్ నిమిత్తం ఆళ్ళగడ్డ కు తరలించారు. కుటుంబీకుల పిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సేవా కార్యక్రమాల్లో కేశవ రెడ్డి విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వెంకటరమణ కాలనీ లో కేవవరెడ్డి పాఠశాలోని 8వ తరగతి విద్యార్థులు 77వ జాతీయ ఎన్‌సిసి దినోత్సవాలను పురస్కరించుకుని ఎన్‌సిసి అధికారి కల్నల్ జోబి ఫిలిం వారి ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పలు ప్రాంతా ల్లో జరిగిన సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని జాతీయ నాయకుల విగ్రహాలను వాటి పరిసరాలను శుభ్రపరిచి జాతీయ నాయకుల పట్ల తమ భక్తిని ప్రదర్శిస్తూ తమ సేవా కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్ కేశవరెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు చదువులతో పాటు సమాజం పట్ల సేవా దృక్ప థాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఎన్‌సిసి కార్యక్రమాలు ఎంతగా నో తోడ్పడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. అలాగే దేశం కోసం అహర్నిషలు పాటు పడి తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మన జాతీయ నాయకుల పట్ల అవగాహనను కల్పిస్తూ నేటితరం యువతను ఆ మహనీయుల అడుగు జాడల్లో నడిపించడా నికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

## నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

**:- కమీషనర్ విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడి సహకారం అత్యంత కీలకమని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరపాలక కార్యాల యంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలోని పలు అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత, రహదారి భద్రత, ఆరోగ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా వ్యవహరించాలని కమీషనర్ సూచించారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారంలోపు జరిమానా చెల్లించి తీసుకోకపోతే యాజ మాన్య హక్కులు రద్దు అవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడురోజుల్లో యజమానులు స్వచ్ఛంధంగా శుభ్రం చేసు కోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం కుక్కల బెడద నివారణకు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాలు, ఇతరిత్ర జన సమూహం ఎక్కువ ఉండే భవనాలు, మైదానాలకు చుట్టూ ప్రహరీ గోడను ఏర్పా టు చేసుకోవాలన్నారు. 119రకాల నగర పాలక సేవలను సులభంగా అందుకునేం దుకు ప్రతి కుటుంబం పురమిత్ర యాప్ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకుని సమస్యల ను వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధి కారి డా. నాగ శివప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమీషనర్ పి విశ్వనాథ్

## ముగిసిన కేతవరం లేబర్ కాంట్రాక్ట్ కో..ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కేతవరం గ్రామంలో కేతవరం లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశా యి. పాలకమండలి సభ్యుల ఎన్నిక కోసం కోఆపరేటివ్ సొసైటీ అధికారులు సీనియర్ ఇన్‌స్పెక్టర్/ ఎన్నికల అధికారి జి రామక్రిష్ణ య్య, అసిస్టెంట్ రిజిస్ట్రర్ డి నాగ రమణయ్య, ఎఆర్ రాజయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్, ట్రైనీ ఎస్ఐ అనిల్ కుమార్‌లు శాంతిభద్రతల మధ్య ఐదుగురు పాలక మండలి సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. పాలక మండలి ఐదు స్థానాలకు గాను మేకల రంగస్వామి, బి వెంకటేశ్వర్లు, టి సూర్య నారాయణ, జి శ్రీధర్, బి నాగరాజులు ఐదుగురి నామినేష న్లు మాత్రమే రావడంతో ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులకు ఎన్నికైన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ 1984లో ఏర్పాటైన సొసైటీ గని కార్మికుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని మధ్యలో కొంత ఇబ్బందులు జరిగాయని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందు కు సహాయ, సహకారాలు అందించిన ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు నిర్వహించిన కోఆపరే టివ్ సొసైటీ అధికారులకు, భద్రత కల్పిం చిన ఎస్ఐ, ట్రైనీ ఎస్ఐ, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికైన పాలక మండలి సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేసి సొసైటీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన పాలక మండలి సభ్యులు మేకల రంగస్వామి, బి వెంకటేశ్వర్లు, జి శ్రీధర, టి సూర్య నారాయణ, బి నాగరాజు, సొసైటీ సభ్యులు, గని కార్మికులు నాగన్న, మధు, బుగ్గ రాముడు, వెంకటస్వామి, లలితమ్మ, నాగమ్మ, తిమ్మక్క, పెద్ద మద్దిలేటి, అహ్మద్ రసూల్, ఈశ్వర్, భాస్కర్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాలకమండలి సభ్యులు

## కోటి సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల పై, ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయవద్దంటూ శనివారముగిరిగేట్ల గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు పనిభూషణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ పద్మావతి తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంఏర్పడి18 నెలలు గడిచిన ఇంతవరకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, ఒక కొత్త పింఛన్ కూడా మంజూరు చేయ లేదన్నారు. విడిపోయిన అన్నదమ్ములకు రేషన్ కార్డులు ఎంతో అవసరం ఉందని, కొంతమంది ఇల్లు లేని లబ్ధిదారులు కూడా ఉన్నారని, కొత్త రేషన్ కార్డు మంజూరులో కానీ ఓల్డ్ ఏజ్ పెన్షన్లు మంజూరులో కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అర్హులైన లబ్ధి దారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని తెలిపారు. అంతే కాక 50 సంవత్సరాలు దాటిన వారందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పారని, వాటిని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అలాగే ఇంటిలో 19 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ నెలకు రూ 1500 నగదు ఇస్తామని, నిరుద్యోగులకు రూ 3000 ఇస్తామని ఇంతవరకు వాటిని అమలు చేయలేదని తెలిపారు. గతంలో ముఖ్య మంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు, పేదలను డాక్టర్లు చేసేందుకు 17 మెడి కల్ కాలేజీలు ను కేంద్రంతో మంజూరు చేస్తే వాటిని ప్రైవేట్ వ్యక్తు లకు అప్పజెప్పేందుకు ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపట్టడం సరికా దన్నారు. అందువల్ల కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీలు కు అతీతం గా ప్రజలందరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరాధ్య అధ్యాత్మికదైవం కోసిగయ్యస్వామి

- ఘనంగా కార్తీక పూజ మహోత్సవాలు
- ప్రతి గ్రామంలో పూజ కార్యక్రమాలు
- పూజోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగరెడ్డి



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలనాగరెడ్డి



కోసిగిలో పూజలందుకుంటున్న కోసిగయ్యస్వామి

**కోసిగి మేజర్ న్యూస్:** భక్తులకు ఎల్లప్పుడు ఆరాధ్య, అధ్యాత్మిక దైవంగా కొలవబడే కోసిగయ్య(ఆంజనేయస్వామి) కార్తీకపూజలు కన్నుల పండుగగా, రమణీయంగా శనివారం అంగరంగవైభవంగా జరిగాయి. ప్రతి గ్రామంలో కార్తీక పూజలను భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ప్రారంభమైనప్పటి నుండి దాదాపుగా నెల రోజులపాటు నియమనిష్టతో ఉండి పూజలు నిర్వహిస్తారు. అయితే కోసిగిలో కోసిగయ్య స్వామికి కార్తీకమాసం నుండి పూర్తయ్యే వరకు ఎలాంటి మద్యం, మాంసం వంటివాటి జోలికి వెళ్ళకుండ నియమనిష్టలతో ఉండి పూజలు నిర్వహిస్తారు. కొంతమంది కార్తీకపూజలు పూర్తయ్యేంతవరకు ఉపవాస దీక్షలు, మాలదీక్ష చేపట్టడం జరుగుతుంది. కార్తీక పూజలు సందర్భంగా స్వామివారికి మహామంగళవాతి, కలశాభిషేకం, ఆకుపూజలు వంటివి సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారు. దేవాలయంలో దీపాలు వెలగించి మొక్కులు కోరుకొని దీపాలను వెలగిస్తారు. ఈ కార్తీకపూజల మహోత్సవాలో పెద్దభూంపల్లి, చిన్నభూంపల్లి గ్రామాల్లో వెలసిన ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహ స్వామివారిని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి పాల్గొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉసేని, శివ, మహదేవ, త్యాగరాజు, శివరాజ్, ఆంజనేయ, గట్టుభీమయ్య, లక్ష్మిరెడ్డి, బెల్లమయ్య పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి

**– ఎదురుపాడులో బీజేపీలో చేరిన యువకులు**



సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీజేపీ జెండాను నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆవిష్కరించారు. అనంతరం ఎదురుపాడు నాయకులు బోయ నాగేశ్వర్ రావు అనుచరులతో భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు గ్రామానికి రావడంతో భారీ సంఖ్యలో వాయిధ్యాల నడుమ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎదురుపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో బోయ నాగేశ్వర్ రావుతో పాటు 100 మంది యువకులకు పార్టీ కండువా కప్పి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ మోడి 11 సంవత్సరాల పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిది అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనగా దేశ వ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు వారికి చేయూత అందిస్తూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం జిఎస్‌టి తగ్గించి అన్ని రకాల వస్తువులను తక్కువ ధరలకు తెచ్చిందన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఎందరో బీజేపీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాబోవు కాలంలో రాష్ట్రంలోనే బీజేపీ బలోపేతం అవుతుందని అన్నారు. అనంతరం వారికి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్లెల కృష్ణా రెడ్డి, విశ్వరూపాచారి, మౌలీబాషా, కశెట్టి చంద్రశేఖర్, రవి, శ్రీనివాస్ గౌడు, వివిధ గ్రామాల నుంచి యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ రామక్రిష్ణ డిగ్రీ కాలేజ్ లోని వివేకానంద ఆడిటోరియంలోబాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో శనివారం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ క్రీడలలో విశేష ఫలితాలు సాధించిన నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిధులుగా శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, గురురాజా విద్యా సంస్థల అధినేత పి దస్తగిరి రెడ్డి, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ ,నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షుడు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి మరియు ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ అందరూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యం తో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు. పిల్లలు క్రీడలలో చూపిన అసాధారణ ప్రతిభను ఇలా గౌరవించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా మాట్లాడుతు నెరవాటి స్కూల్‌లో విద్యతో పాటు క్రీడలు, కళలు, మరియు ఇతర సహపాఠ్య కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవడానికి స్కూల్ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

# ప్రథమనంది దేవస్థానం ఈవోగా చంద్రుడు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల పట్టణంలోని ప్రథమనంది దేవస్థానం ఈవోగా చంద్రుడిని నియమిస్తూ దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం ఈవో నియామకం రెండు నియోజకవర్గాల పరిధిలోని గ్రూప్ దేవాలయాల్లో భాగంగా భోగేశ్వరంతోపాటు ప్రథమనంది దేవస్థానం, సూర్యనంది దేవస్థానాలు ఉన్నాయి. గత ఈవో రామానుజన్ గత నెల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో కోవెలకుంట్ల గ్రూప్ దేవాలయాల ఈవో చంద్రుడికి ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు. కొద్దిరోజులకే గ్రూప్ దేవాలయాల ఈవోగా చంద్రశేఖర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, మంత్రి ఫరూక్ మధ్య చర్చలు జరిగాయి. గ్రూప్ దేవాలయాలను రెండుగా విభజించి భోగేశ్వరం దేవస్థానం ఈవోగా చంద్రశేఖర్ రెడ్డిని, నంద్యాల ప్రథమనందితోపాటు సూర్యనంది దేవాలయాలకు ఈవోగా చంద్రుడును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.





# బీపీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**-ఎల్ఆర్ఎస్ కు జనవరి 23న ఆఖరి తేదీ -మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి**



మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్) ను ఎమ్మిగనూరు పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ లు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ 2025 ఆగస్టు 31కి ముందు నిర్మించిన అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని తెలిపారు. సచివాలయాల వారీగా అక్రమ నిర్మాణాలను గుర్తిస్తున్నామని, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాలను బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన 250కి పైగా భవనాలు గుర్తించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని భవన నిర్మాణదారులు సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో అనుమతులు లేని నిర్మాణాలపై కూల్చివేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా ప్లాన్ ప్రకారం కాకుండా నిర్మించిన భవనాలను చట్టబద్ధం చేయడానికి ఇది చివరి అవకాశం అన్నారు.యజమానులు తమ ఆస్తిని మరింత అభివృద్ధి చేసుకోవడానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. అలాగే ఇటీవల 3 నెలల క్రితం విడుదల చేసిన (ఎల్ఆర్ఎస్) ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కిన్ ద్వారా ఇప్పటివరకు 709 దరఖాస్తులు వచ్చాయని, అందులో 189 దరఖాస్తులు తొలగించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి 2 కోట్ల 24 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు. బీపీఎస్ గురించి ప్రజలకు మున్సిపాలిటీ, సచివాల సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న జడ్జి దివాకర్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని అడిషనల్ సివిల్ జడ్జి పి దివాకర్ అన్నారు. శనివారం నగరంలోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎడ్యు-ఎక్స్పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సివిల్ జడ్జి పి దివాకర్ హాజరై విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖీ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎడ్యు-ఎక్స్పో అనేవి విద్యార్థుల విద్యాభ్యాసం, శిక్షణలో సత్సహాయకంగా పనిచేయడమే కాక ఇది విద్యార్థుల విజ్ఞను కూడా విస్తరింప చేస్తుందని ఆయన పేర్కొన్నారు. వీక్షించిన సందర్శకులు పిల్లలు ప్రదర్శించిన నైపుణ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అహ్మద్, ప్రిన్సిపల్ రాఘవ లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీలకు ఏపీ క్రీడాకారులు



జాతీయ పోటీలకు ఎంపికైన రాష్ట్ర జట్టు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు జరగబోయే 12వ జాతీయ స్థాయి సీనియర్ డ్రాగన్ బోట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు శనివారం కర్నూలు రైల్వే స్టేషన్ నుండి పయనమయ్యారు. ఈ సందర్భంగా ఏపి డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టిలు హాజరై మాట్లాడారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి రాష్ట్ర జట్టు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఏపి జట్టు మిక్స్ విభాగంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

**జట్టు వివరాలు :** లిఖిత చౌదరి, కె మోహిత్‌రావ్, డి ఆసిఫా నాజ్(అనంతపురం), కమ్మరి శేఖర్, చెంచు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ(కర్నూలు), హరిజన రామచంద్రుడు (నంద్యాల), ఎన్ శివాజీ, పి మోహన్ లక్ష్మీ ప్రియాంక (ప్రకాశం).

# చామకాలువకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జేసీ



చామకాలువ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని చామకాలువకు కేటాయించిన భూమిని కొంతమంది అక్రమదారులు ఆక్రమించుకుంటున్నారనే ఫిర్యాదులు రావడంతో శనివారం జాయింట్ కలెక్టర్ కార్తీక్ చామకాలువకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ గతంలో చామకాలువకు వరదనీరు వచ్చిన సమయంలో నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. దీంతో చామకాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు కాలువ ఆనుకుని భూసేకరణ చేయడం జరిగింది. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారన్న ఫిర్యాదు రావడంతో వెంటనే జాయింట్ కలెక్టర్ ఆ ప్రాంతాన్ని రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఎటువంటి ఆక్రమణలు జరగడానికి వీలులేకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 415లో 50సెంట్ల స్థలంలో ఇస్కాన్ వారు టెంపుల్ నిర్మించేందుకు స్థలం కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని కూడా జాయింట్ కలెక్టర్ పరిశీలించి రెవెన్యూ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే అఖిలప్రియ



ముఖ్యమంత్రిన కలిసిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పలు విజ్ఞప్తులను తీసుకొని వచ్చారు. చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆమె అడుగగా చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం మొత్తాన్ని మంజూరు చేశారు. అలాగే సీఎంఆర్ ఎఫ్ మొత్తాన్ని కూడా మంజూరు చేయడం జరిగింది. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా అభివృద్ధికి, షాదీ ఖానాకు ప్రహరీ గోడ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులను మంజూరు చేయడం జరిగింది. తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కార్యాలయం వర్గాలు తెలిపాయి.

# సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే గౌరు చరిత

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో సిఎం నారా చంద్రబాబునాయుడుని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన సిఎం చంద్రబాబు సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



సిఎం చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

## నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మెన్‌కు ఘనంగా సన్మానం



కామర్తి మిన్నప్పను సన్మానిస్తున్న టీడీపీ శ్రేణులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నుండి చేనేత కుటుంబానికి చెందిన కామర్తి మిన్నప్పను రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఎంపిక ఉత్తర్వులు విడుదలపట్ల హర్షంవ్యక్తం చేస్తూ పట్టణ టిడిపి నాయకులు కామర్తి మిన్నప్పను ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విన్నపం మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆశీర్వాదంతోతనకు ఈ పదవి దక్కిందన్నారు. సీఎం చంద్రబాబుకు ఆయన ప్రత్యేకకృతజ్ఞతలుతెలిపారు. ఈ సన్మానకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, టిడిపి నాయకులు రామదాసు గౌడ్, బుగిడె నాగరాజు, నరసింహ దామా, దాదాసాహెబ్, కామర్తి మహేష్, దేవేంద్ర, అబ్దుల్లా, వాల్మిక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ హాస్పిటల్లో ఎవరికి వారే యమునా తీరే..




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఎవరికి వారే యమునా తీరే అన్న చందంలా మారింది చాగలమర్రి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిస్థితి. శనివారం ల్యాబ్ టెక్నిషియన్ శెలవులో వెళ్ళగా, ఎంఎన్‌ఏ( సహాయకులు ) అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు డుమ్మా కొట్టాడు. ఇక్కడ పని చేస్తున్న ఇద్దరు వైద్యాధికారులలో ఒకరు ఎఫ్‌పీపీ కార్యక్రమం పేరుతో వెళ్లగా, పీహెచ్సీలో విధి నిర్వహణలో మరోక వైద్యురాలు పి. అంజలి, ఎఎన్ఎం పద్మావతి, ఫార్మాసిస్ట్ రాజేశ్లు విధి నిర్వహణలో ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పై వెళ్లగా , ఎంఎన్‌ఏ( సహాయకులు) లు విధులకు హాజరు కాలేదు మికు పర్మిషన్ అడిగారా అని డిడిఓ డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డికి ఫోన్ చేసి అడగగా నాకు తెలియదని ఆయన సమాధానం చేప్పారని వైద్యురాలు పి.ఆంజలి తెలిపారు. ఇలా సిబ్బంది విధులకు డుమ్మా కొడితే ఓపి నిర్వహణ. గాయాలకు డ్రెస్సింగ్ చేయడం లాంటి పనులకు ఆటంకం కలిగుతుందని, పిహెచ్సిలో ప్రతి రోజు 100 నుండి 150పైగా ఓపి కొనసాగుతుందన్నారు. అధికార బాధితులు తీసుకున్న అధికారి ప్రతి రోజు పిహెచ్సి ఉద్యోగుల విధి నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఏదీ ఏమైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని జిల్లా జిల్లాకు చివరి పీహెచ్సీ కాబట్టి సమీపంలో నల్లమల అడవి ప్రాంతం ఒకేలేరుకుందు నది వాగులు ప్రవహిస్తుండడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం మెండుగా ఉండడంవల్ల డిడిఓ జగదీష్ చంద్రారెడ్డి చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.






# అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపించేది.. గురువే

- ఎంఇఓ మేరి మార్గరేట్, ఫాదర్ షిన్స్
- డిపాల్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపిస్తు చైతన్యవంతులైన భావి భారత పౌరులను మేధావులుగా తీర్చిదిద్ది దేశానికి అందించేది గురువు లేనని మండల విద్యాశాఖ అధికారి మేరి మార్గరేట్, ఫాదర్ షిన్స్‌లు అన్నారు. శనివారం మండలంలోని కరివేన గ్రామం డిపాల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంఘా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ మేరి మార్గరేట్ హాజరై ఫాదర్ షిన్స్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మేరి మార్గరేట్, ఫాదర్ షిన్స్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపించే నావికుడు గురువేనని అన్నారు. డా. సర్వేపల్లి రాధకృష్ణ విద్యారంగంలో అందించిన సేవలు, ఆలోచనలు మరువలేనివని, ఆయనను గౌరవిస్తు రాధకృష్ణ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. తల్లి దండ్రులు జన్మనిస్తే ఆ జన్మ సార్థకమయ్యేలా సంస్కారంతో కూడిన విద్యాబుద్ధులు అందించి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడేలా విజ్ఞానాన్ని అందించేది గురువు లేనని అన్నారు. అలాంటి గురువులకు ఏమి చేసిన రుణం తీర్చుకోలేమన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించి పూజించిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకుంటారని, నిర్లక్ష్యం వహించిన వారికి అతోపాతాలమేనని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు విద్యా బద్దులు నేర్పించిన గురువులను గౌరవించి పూజించాలన్నారు. అప్పుడు నీవు నేర్చుకున్న విద్యకు విలువ ఉంటుందని, అలాంటి వారి భవిషత్ ఉజ్వలిస్తుందన్నారు. అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపిస్తు దేశ దిశానిర్దేశకాలను చేసే మేధావులను దేశానికి ఇచ్చేది గురువులేనని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు మాత్రమే గురువులను పూజించడం కాదని ఎల్లవేలల ఉపాధ్యాయులపట్ల భక్తిభావం ఉంటే ఆ జన్మ సార్థకమేనని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు పలురిని అలరించాయి. 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులతో పాటు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపాల్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభిస్తున్న దృశ్యం



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- బిజెపి కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటా
- మంత్రాలయంలో వైసీపీని ఓడించేది బిజెపి
- ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని, అందుకు కార్యకర్తలు అందరూ సిద్దంగా ఉండాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలోని బిఆర్‌బి ఫాం హౌస్‌లో హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఐక్యత పాదయాత్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరిగిన 150వ సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ఆశ మాస పార్టీ కాదని దేశంలోనే అతి పెద్ద పార్టీగా అసెంబ్లీ ఎన్నికల్లో 200సీట్లతో భారీ విజయం సాధించి అక్కడ కూడ ఏన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘనత భారతీయ జనతాపార్టీదేనన్నారు. నరేంద్రమోడీ ఆశయాలు భారతీయ జనతా పార్టీ సిద్దాంతాలు మంత్రాలయంలో అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ బిజెపి పార్టీకి వచ్చిందని కొంతమంది మేము లక్షల మెజార్టీతో గెలుస్తామని కొందరు సంబరాలు చేసుకున్నారని, కానీ ఆదోని చుట్టు ప్రక్కల ప్రజలు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి ఆదోని బిజెపి ఎమ్మెల్యేగా నన్ను 20వేల పైచిలుకుతో ప్రజలు కూటమి నాయకులు అఖండ విజయాన్ని అందించారన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో వైసీపీ పార్టీని ఓడించే సత్తా బిజెపి పార్టీకే ఉందన్నారు. ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలుగా పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంత్రాలయంలో వైఎస్సార్సిపి పార్టీని భూస్థాపితం చేసే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. అనంతరం సర్దార్ వల్లబాయ్ పటేల్ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంతకుముందు బిఆర్బీ ఫామ్ హౌస్ నుంచి, బస్టాండు సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాఘవేంద్ర కూడలిలో ఉన్న రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి సభ వేదికపై ఉన్న నాయకులు శాలువ కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా అద్యక్షులు రామకృష్ణ, మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ లక్ష్మన్న, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీ కృష్ణ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డి, బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, దయాసాగర్, దేశాయ్ గుర్రాజ్, నాలుగు మండలాల బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

# రోడ్డు నిర్మాణంలో అడుగడునా నిర్లక్ష్యం



రోడ్డుకు అనుకొని విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలంలో ఆర్ అండ్బి అధికారుల నిర్లక్షం అడుగడుగున కనిపిస్తుంది. మండలంలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణపు పనులకు ముందు రోడ్డు విస్తీర్ణం,ఆర్అండ్బి లెక్కల ప్రకారం గ్రామంలో రోడ్డు స్థలంకు మార్కింగ్ లేకుండా, రోడ్డుకు కల్వర్టుల నిర్మాణం విస్మరించడం,గ్రామంలో ఆర్అండ్బి రోడ్డు స్థలంలో ఎర్పాటు చేసుకున్న అక్రమార్కుల బంకులు, తోపుడుబండ్లు,నివాసాలను కనీసం నోటీసు చేయకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది,అదేవిదంగా రోడ్డు నిర్మానికి అడ్డగా విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ వున్నాటికి మాకు సంబంధం లేదు అనే విధంగా విద్యుత్ స్తంభాలకు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ అనుకొని రోడ్డు నిర్మాణం చెప్పటడం ఆర్అండ్బీ అధికారుల నిర్లక్షం అడుగడుగున కనిపిస్తుంది. రోడ్డు నిర్మాణంలో ఆర్అండ్బీ అధికారులుప్రమాణాలు పాటించడంలేదని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి రోడ్డు నిర్మాణంలో ఆర్అండ్బీ అధికారులు విధులపట్లనిర్లక్షం చూపారని గ్రామ ప్రజలు,వివిధ సంఘాల నాయకులుధర్నాలు,రాస్తా రోకో నిర్వహించి సదురు సమస్యలను జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆర్అండ్బీ అధికారులు రోడ్డు నిర్మాణం,విస్తరణలో ఆర్అండ్బీ రోడ్డు ప్రమాణాలు పాటిస్తారో లేదో చూడాలి.



రోడ్డు నిర్మాణంలో ఆర్అండ్బీ ప్రమాణాలు పాటించడం లేదని ఆర్అండ్బీ అధికారులను చుట్టుముట్టిన ప్రజలు




# భారతరాజ్యాంగ ప్రవేశిక
# భారత రాజ్యాంగం – ఆధారాలు

**భారత రాజ్యాంగ ప్రవేశిక :** భారత రాజ్యాంగం రాజ్యాంగ ప్రవేశికతో ప్రారంభ మవుతుంది .

- 1946 డిసెంబర్ 13న నెహ్రూ ప్రవేశపెట్టిన 'రాజ్యాంగ లక్ష్యాలు – ఆశయాల' తీర్మానానికి ప్రాతిపదిక గా చెప్పవచ్చు .
- ఆశయాల తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 22 వ తేదిన ఏకగ్రీవంగా ఆమోదించింది . ఈ రాజ్యాంగ ప్రవేశిక భావనను – అమెరికా నుండి గ్రహించారు.
- రాజ్యాంగ ప్రవేశికను రూపొందించడంలో – ఫ్రెంచి విప్లవం (1789) నుండి స్వేచ్ఛ – సమానత్వం– సౌభ్రాతృత్వం, రష్యా విప్లవం (1917) నుండి సాంఘిక, ఆర్థిక , రాజకీయ న్యాయము అనే అంశాల ద్వారా ప్రేరణ పొంది రూపొందించాము .
- ప్రవేశిక భారత ప్రజలమైన మేము అనే పదం ద్వారా ప్రారంభం అవుతుంది. దీనినే పీఠిక, అవతారిక 'preamble' అని కూడా అంటారు .
- ప్రవేశిక భారత దేశాన్ని " సర్వసత్తాక , సామ్యవాద, లౌకిక ,ప్రజాస్వామ్య గణతంత్ర," రాజ్యంగ పేర్కొంది.
- 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక లో సామ్యవాద, లౌకిక మరియు సమగ్రత అనే పదాలను చేర్చారు .

1. **సర్వసత్తాక / సార్వభౌమ రాజ్యం :** భారత దేశం బాహ్యంగాను, అంతరంగికంగాను తిరుగులేని అధికారంను కలిగి ఉంది. మన దేశం సర్వ స్వతంత్ర మైనది, ఎలాంటి విదేశీ జోక్యానికి గురికాదు, విదేశీ జోక్యాన్ని సహించదు.
2. **సామ్యవాద రాజ్యం :** ఈ పదాన్ని సోవియట్ యునియన్ నుండి స్వీకరించారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందు పరిచారు. సామ్యవాదం అంటే సమసమాజ స్థాపన , ప్రజల మధ్యన ఆర్థిక అంతరాలను తొలగించి ఆర్థిక న్యాయాన్ని ,సమానత్వాన్ని సాధించడం.
3. **లౌకిక తత్వం :** 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందుపరిచారు. లౌకిక రాజ్యం అనగా 'మతప్రమేయం లేని రాజ్యం'. మత విషయంలో పౌరులకు స్వేచ్ఛ ఉంటుంది. మన రాజ్యానికి అధికారిక మతం అంటూ ఉండదు. అన్ని మతాలు సమానమే. SR బొమ్మై VS యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో (1994 ) లో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ లౌకిక తత్వం భారత రాజ్యాంగా ప్రవేశిక మౌలిక లక్షణంగా పేర్కొంది.
4. **ప్రజాస్వామ్య రాజ్యం :** ప్రజాస్వామ్య రాజ్యం అనగా 'ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల వలన ఏర్పడిన ప్రభుత్వం అని అర్థం. ఇందులో ప్రజలే పాలకులు , ప్రజలే పాలితులు.

- అమెరికా మాజీ అధ్యక్షుడు – అబ్రహం లింకన్ ' By the people , for the people , of the people' అని నిర్వచించాడు.
- నిర్ణీత వయస్సు కలిగిన వారు ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకొంటారు .

5. **గణతంత్ర రాజ్యం :** గణం అంటే ప్రజలు. తంత్రం అంటే పాలన అని అర్థం. గణతంత్ర రాజ్యం అనగా సర్వోన్నత అధికారం ప్రజలయందు కాని, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల యందు గాని ఉన్న రాజ్యాంగం. భారత దేశం రిపబ్లిక్ విధానము ను ఫ్రాన్స్ దేశం నుండి గ్రహించింది. 1950 జనవరి 26న మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారత రాష్ట్రపతి ప్రజల చేత పరోక్షంగా నిర్ణీత కాలానికి ఎన్నికవుతారు.

### భారత రాజ్యాంగం ఆధారాలు – వివిధ దేశాల నుంచి గ్రహించిన అంశాలు

- **1935 భారత ప్రభుత్వం** : కేంద్ర రాష్ట్ర సంబంధాలు , గవర్నర్ విచక్షణ అధికారాలు,ఫెడరల్ కోర్టు, పబ్లిక్ సర్వీస్ కమిషన్, సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన – 356 నిబంధన,
- **బ్రిటన్ రాజ్యాంగం :** పార్లమెంటరీ ప్రభుత్వం, ద్వి సభ పద్ధతి, సమన్యాయ పాలన, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, CAG, అటార్నీ జనరల్, ఏక పౌరసత్వం, రిట్లు జారీచేసే విధానం , శాసన సభల సభ్యుల హక్కులు.
- **అమెరికా రాజ్యాంగం :** ప్రాథమిక హక్కులు, లిఖిత రాజ్యాంగం, న్యాయ సమీక్ష, ప్రవేశిక, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ, ఉపరాష్ట్రపతి పదవి రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం, రాజ్యంగ సవరణ బిల్లుకు రాష్ట్రాల ఆమోదం, రాజ్యాంగ ఆధిక్యత.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:** ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతిని ఎన్నుకునే నైష్పత్తిక ప్రాతినిధ్యం, ఒక ఓటు బదిలీ పద్ధతి, రాజ్య సభకు విశిష్ట సభ్యుల నియామకం (12 మందిని ), న్యాయ సంరక్షణ, న్యాయ సంరక్షణ లేని హక్కులు .
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం :** ఉమ్మడి జాబితా, ఉభయ సభల సంయుక్త సమావేశం, అంతరాష్ట్ర వ్యాపారము , సహకార సమాఖ్య .
- **వైమర్ రిపబ్లిక్ (జర్మనీ)** : జాతీయ అత్యవసర పరిస్థితి, ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం
- **పూర్వపు USSR (రష్యా)** : ప్రాథమిక విధులు , సామ్యవాద సూత్రాలు, ప్రవేశిక లోని సామాజిక , ఆర్థిక, రాజకీయ న్యాయం.
- **కెనడా** : అవశిష్ట అధికారాలు, గవర్నర్‌లను నియమించే పద్ధతి, బలమైన కేంద్ర ప్రభుత్వం, 143 నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి కోరడం .
- **ఫ్రాన్స్** : స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, గణతంత్ర విధానం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం .
- **జపాన్** : చట్టం నిర్దేశించిన పద్ధతి , 21 వ నిబంధన లోని జీవించే హక్కు .
- **దక్షిణాఫ్రికా** : రాజ్యాంగ సవరణ పద్ధతి ( 368 ) , రాజ్య సభ సభ్యుల ఎన్నిక పద్ధతి .
- **స్విట్జర్లాండ్** : ప్రధానమంత్రి, మంత్రి మండలి, సమిష్టి బాధ్యత.

### ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత రాజ్యాంగ ప్రవేశిక భావనను అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించాము.
II. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సార్వభౌమ అనే పదాన్ని ప్రవేశికలో చేర్చారు.
III. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఉన్న సామ్యవాద భావన సోవియట్ యూనియన్ నుండి వచ్చింది.

A. కేవలం I మరియు II
B. కేవలం I మరియు III
C. కేవలం II మరియు III
D. I, IIమరియు III

Ans: B
( II తప్పు సార్వభౌమ అనే పదం ప్రారంభం నుంచే ఉంది. 1976 సవరణలో సామ్యవాద, లౌకిక, సమగ్రత పదాలు చేర్చారు)

**2. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న "లౌకిక" భావన మత నిరపేక్షతకు సంకేతం.
II. లౌకికత భారత రాజ్యాంగంలోని ప్రాథమిక లక్షణం కాదు.
III. SR బొమ్మై కేసులో సుప్రీంకోర్టు లౌకికతను ప్రాథమిక లక్షణంగా పేర్కొంది.

A) కేవలం I మరియు III
B) కేవలం II మాత్రమే
C) కేవలం I మరియు II
D) పైవన్నీ సరైనవే

Ans: A
( II తప్పు – లౌకికత మౌలిక లక్షణమే)

**3. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. గణతంత్రం అంటే ప్రజలచే ఎన్నుకోబడే పాలక వ్యవస్థ.
II. భారత్ 1949 నవంబర్ 26న గణతంత్ర దేశంగా ప్రకటించబడింది.
III. గణతంత్ర భావనను ఫ్రాన్స్ దేశం నుండి స్వీకరించారు.




A) కేవలం I మరియు III
B) కేవలం II మరియు III
C) కేవలం I మాత్రమే
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( II తప్పు – భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా అవతరించింది)

**4. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న ప్రజాస్వామ్యం భావనకు అబ్రహాం లింకన్ నిర్వచనం ప్రాముఖ్యమైనది.
II. ప్రజాస్వామ్యం అనేది ప్రజలచే, ప్రజల కోసం, ప్రజలకోసమే ఉండే పాలన.
III. ప్రజాస్వామ్య రాజ్యంలో రాష్ట్రపతి వారసత్వాధికారిగా నియమించబడతారు.

A) కేవలం I మరియు II
B) కేవలం II మరియు III
C) కేవలం I మరియు III
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( III తప్పు – ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల చేత ఎన్నుకోబడుతుంది, వారసత్వ పద్ధతి కాదు)

**5. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశిక పీఠిక అనే పదానికి సమానార్థకం.
II.ప్రవేశికన్యాయదృష్ట్యా రాజ్యాంగంలో భాగం కాదు.
III. 1976 సవరణ ద్వారా లౌకిక అనే పదాన్ని చేర్చారు.

A) I మరియు III
B) II మరియు III
C) కేవలం II
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( II తప్పు – ప్రవేశిక రాజ్యాంగ భాగమే, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా ఇది స్పష్టమైంది)

**6. కింది వాటిలో సరికాని జత ఏది?**

A) ఫ్రాన్స్ – గణతంత్ర విధానం
B) జర్మనీ – అత్యవసర పరిస్థితులు
C) కెనడా – లిఖిత రాజ్యాంగం
D) USSR – సామ్యవాద భావన

Ans: C
కెనడాలో లిఖిత రాజ్యాంగం ఉన్నా భారత రాజ్యాంగంలోని లిఖిత రూపం అమెరికా నుండి తీసుకోబడింది .

**7. కింది జతలలో తప్పు ఏది?**

A) ఆస్ట్రేలియా – ఉభయ సభల సంయుక్త సమావేశం
B) అమెరికా – రాష్ట్రపతి తొలగింపు తీర్మానం
C) బ్రిటన్ – ద్విసభా వ్యవస్థ
D) కెనడా – న్యాయ సమీక్ష

Ans: D న్యాయ సమీక్ష అమెరికా నుండి తీసుకోబడింది

**8. ఈ క్రింది వాటిలో సరైనవి ఏవి ?**

I. 356వ ఆర్టికల్ భావన భారత ప్రభుత్వం చట్టం 1935 నుంచే వచ్చింది.
II. ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను కెనడా నుంచి తీసుకున్నారు.
III. ఫెడరల్ కోర్టు స్థాపన బ్రిటన్ రాజ్యాంగం ఆధారంగా జరిగింది.
IV. గవర్నర్ విచక్షణ అధికారాలు 1935 చట్టం నుంచే పొందినవి.

A) I, IV B) I, II
C) I, III, IV
D) I, IV మాత్రమే

ANS : A
(II ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను ఆస్ట్రేలియా నుంచి; III - ఫెడరల్ కోర్టు స్థాపన 1935 చట్టం నుంచి తీసుకున్నారు )

**9. ఈ క్రింది వాటిలో సరైనవి ఏవి ?**

I. ప్రాథమిక హక్కులు అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు
II. రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) స్విట్జర్లాండ్ నుంచి తీసుకున్నది.
III. స్వతంత్ర న్యాయ వ్యవస్థ భావన అమెరికా నుంచి తీసుకున్నారు.
IV. రాజ్యాంగ అధికృత భావన USSR నుంచి తీసుకున్నారు.

A) I, III B) I, II, III
C) I, III, IV D) I మాత్రమే

ANS : A
(II–రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) దక్షిణాఫ్రికా నుంచి రాజ్యాంగ అధికృత భావన అమెరికా నుంచి తీసుకున్నారు )

సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403



## ల్యాండ్ సీలింగ్ భూములకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలి

**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**


తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఐ నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్:** ల్యాండ్ సీలింగ్‌భూములకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు రాజాసాహేబ్, మండల కార్యదర్శి కారుమంచిలు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ, పెద్దహుల్తిలో దాదాపుగా వంద మంది రైతులు ల్యాండ్ సీలింగ్ భూముల్లో పంటలుసాగు చేసుకుంటున్నారని, రీసర్వేకు ముందు ఆ భూములకు ప్రభుత్వ పథకాలన్ని వర్తించేవని, ఆ భూములను రీసర్వే చేసిన తరువాత ఆన్‌లైన్‌లో రైతుల పేరు మీద ఆడంగల్, ఆర్‌ఓఆర్ రాకపోవడం వలన అన్నదాత సుఖీభవ పథకం నిధులు జమ కావడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ నిధులు మాత్రం జమ అవుతాయని, కేంద్రం నిధులతోపాటు అన్నదాత సుఖీభవ పథకం నిధులను వర్తింపజేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి సీపీఐ నాయకులు తహశీల్దార్ హుసేన్ సాహేబ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, రైతు సంఘం నాయకులు వెంకట రామిరెడ్డి, రంగన్న, మాదన్న, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు సమర్పించినా సమస్యలు మాత్రం శూన్యం

**ఆదోని, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం, సీఎం కాల్ 1100లకు ప్రజలు అర్జీలు సమర్పించినా సమస్యలు మాత్రం శూన్యమని మాజీ ఎంఐఎం అధ్యక్షుడు, మైనార్టీ టౌన్ లీడర్ నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైతులు, ప్రజలు ఎంతోమంది వ్యయ ప్రయాసాలకూర్చి అర్జీలను సమర్పిస్తే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ముఖ్యమంత్రి 1100 ప్రజలకు స్పందన లేదని, పోలీస్, రెవిన్యూ మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద అర్జీలు సమర్పిస్తే 30రోజులు, 3నెలలు అని సమస్యలు పెండింగ్ పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## విద్యాశాఖ అధికారుల ద్వారానే సోషల్ ఆడిట్ జరపాలి




**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల ద్వారానే సోషల్ ఆడిట్ నిర్వహించాలని ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు భవన్ నందు ఎస్టీయు ఆదోని మండల అధ్యక్షుడు లక్ష్మన్న అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో సుంకన్న మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలోప్రధానోపాధ్యాయులకు ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా సోషల్ ఆడిట్ పేరుతో విద్యాశాఖకు సంబంధం లేని ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా పాఠశాలలో ఆడిట్ చేస్తున్నారు.

## ఆవాస్ ప్లస్ హౌసింగ్ స్కీం సర్వేను 30 లోగా పూర్తి చేయండి


ఆధార్ ఎన్రోల్మెంట్ ను పరిశీలిస్తున్న అధికారులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆవాస్ ప్లస్ హౌసింగ్ స్కీం సర్వేను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్ సచివాలయ అధికార సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం బాచేపల్లి మర్రిపల్లె ఆర్ కృష్ణాపురం కోట కందుకూరు గ్రామాలలో ఎంపీడీవో నూర్జహాన్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది తో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సర్వేను 30లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వారు ఆయా గ్రామాలలో జరుగుతున్న ఆధార్ ఎన్రోల్మెంటును తనిఖీ చేశారు.

## రైతన్న నీ కోసం వారోత్సవాలను జయప్రదం చేద్దాం


సమావేశంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** రైతన్న నీ కోసం వారోత్సవాలను జయప్రదం చేద్దామని మండల తహసీల్దార్ శ్రీనివాస గౌడ్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి స్వాతి తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వారు సమావేశమై వారోత్సవాల గురించి చర్చించి 9 మంది కమిటీతో ఈ కార్యక్రమాలను ఆయా గ్రామాలలో నిర్వహించనున్నట్లు వారు వివరించారు. ఒక క్లస్టర్ పరిధిలో 3 కుటుంబాలను కవర్ చేయడం, ప్రతి రోజు 30 క్లస్టర్‌లలో 90 మంది రైతు కుటుంబాలను ఈ కమిటీ కలుస్తుందని అన్నారు. వారోత్సవాల అనంతరం డిసెంబర్ 3వ తేదీన రబీ సీజన్‌పై వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ మండలంలోని గ్రామాలలో తిరిగి రైతుల అభివృద్ధి కోసం పలు సలహాలు, సూచనలు ఇస్తామని అన్నారు. రైతుల సమస్యలను స్వీకరించి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు మండలంలోని వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి- డిఈఓ


విద్యార్థులతో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గిరిజన గూడాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి పౌష్టికాహారం ప్రతి రోజు అందించాలని నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని శివపురం చెంచుగూడెంలోని ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను, అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. గిరిజన విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న విద్యపై ఆరాతీశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో 114 మంది విద్యార్థులకు గాను 86 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. బడి బయట ఇంకా ఎవరైనా గిరిజన విద్యార్థులు ఉంటే పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు. అనంతరం కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది జరిగే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అందుకోసం ఉపాధ్యాయులు 100 రోజుల ప్రణాళికలు సిద్ధం చేసి 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి నాగరాజు, ఇనాయతుల్లా, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కాంట్రాక్టు ఎన్నికల జాబితాలో పేర్లు లేవంటూ పలువురు బహిష్కరణ



ఎన్నికల అధికారికి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కేతవరం గ్రామానికి చెందిన లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తమ పేర్లు చేర్చాలంటూ ఎన్నికలను బహిష్కరించినట్లు కేతవరం గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేబర్ కాంట్రాక్ట్ ఎన్నికలు నిర్వహిస్తున్నామని నోటీస్ బోర్డులో అతికించారని అందులో దాదాపు 200మంది పేర్లు లేవని తమ పేర్లు నమోదు చేయాలంటూ ఈ నెల 14న ఎన్నికల అధికారికి వినతిపత్రం అందచేయడం జరిగిందని అలాగే కోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టుకు దాదాపు 50మంది వెళ్లగా వారి పేర్లను మాత్రమే నమోదు చేయుటకు అంగీకరిస్తున్నారని మిగతావారు కూడా అర్హులైన వారిని తొలగించడం ఎంతవరకు కరెక్ట్ అని జాబితాలో తొలగించిన 200మంది పేర్లు నమోదు చేసి తిరిగి మళ్లీ ఎన్నికలను నిర్వహించాలని బి గోవర్ధన్, కృష్ణారెడ్డి, పులివెందురుడు ఎన్నికల అధికారికి వినతిపత్రం అందచేశారు.

## ఆలయ అధికారిగా బాధ్యతలు స్వీకరణ..



**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండలం పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపాన శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవాలయం ఈవోగా చంద్రశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 5వ తేదీ చంద్రశేఖర్ రెడ్డి ఈవోగా నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 30వ తేదీ భోగేశ్వర ఆలయ అధికారిగా పనిచేస్తున్న రామానుజన్ ఉద్యోగ విరమణ చేయడముతోఆయన స్థానంలో కోవెలకుంట్ల గ్రూప్ దేవాలయల ఈఓ చంద్రుడు ను అధికారులు నియమించారు. కానీ ఈ నియామకాన్ని స్థానిక ఎమ్మెల్యే వ్యతిరేకించడంతో అధికారులు కోవెలకుంట్ల గ్రూప్ దేవాలయాలయాల %జుశీ% చంద్రుడు స్థానంలో ఓర్వకల్లు మండల గ్రూప్ దేవాలయాల ఈవో చంద్రశేఖర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. భోగేశ్వరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడంతో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న చంద్రశేఖర్ రెడ్డికి భోగేశ్వరం అభివృద్ధి బాధ్యతలు అప్పగించాలని ఎమ్మెల్యేచరితారెడ్డి బావించి మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో చర్చించి చంద్రశేఖర్ రెడ్డిని ఈవోగా నియమించాలని కోరడంతో అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఈ ఉత్తర్వులు అమలు కావడానికి ఇంత సమయం పట్టింది. ప్రథమ నంది దేవాలయం నుండి దుర్గ భోగేశ్వర స్వామి దేవాలయం విడదీసి రెండు దేవాలయాలకు విడివిడిగా అధికారులను నియమించాలని మంత్రి ఫరూక్ ఆదేశించడంతో చంద్రుడు కు ప్రథమనంది ఈవోగా మరియు చంద్రశేఖర్ రెడ్డి ని భోగేశ్వరం ఈవోగా దేవాలయ శాఖ అధికారులు నియమించారు.

## ఏపీటీఎఫ్ ఆత్మకూరు మండల నూతన కార్యవర్గం ఎన్నిక


ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

**ఆత్మకూరు మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ ఆత్మకూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని తెరిసా జూనియర్ కళాశాలలో జిల్లా సహాధ్యక్షులు ఎం.ఎస్ ఉమర్ అధ్యక్షతన ఏపీటీఎఫ్ ఆత్మకూరు డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) నుండి మినహాయింపు ఇవ్వాలని, పిఆర్సి కమిషన్ ను నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి తులసీశ్వర రెడ్డి ఎన్నికల అధికారిగా ఆత్మకూరు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా టి. కె. సుబ్రమణ్యం,అధ్యక్షులుగా కె. అంబయ్య, ప్రధాన కార్యదర్శిగా వై. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సుధాకర్,కేశవ ప్రసాద్, విజయలక్ష్మి అదనపు కార్యదర్శిగా టి. భాస్కర్ లను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు కమతం విధుభూషణ్, ఎం. రామాంజనేయులు, జాల రామ్మూర్తి, ఆరిఫ్ భాష, పెరుమాల దాసు,బి. అనూష,చాముండేశ్వరి, గురుస్వామి,వనంరమేష్, పెరుగు శివకృష్ణ, రంజిత్ కుమార్, తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఈనెల 28వ తేదీ ఆళ్లగడ్డలో జిల్లా స్థాయి కుస్తీ ఎంపిక పోటీలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈనెల 28వ తేదీ ఆళ్లగడ్డ పట్టణంలో నంద్యాల జిల్లా రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కుస్తీ ఎంపిక పోటీలునిర్వహించనున్నట్లు జిల్లా రెజ్లింగ్ సంఘం అధ్యక్షులు, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ తెలిపారు. ఈ పోటీలు మెన్ – ఫ్రీస్టైల్, మెన్ – కో రోమన్ స్టైల్ మరియుఉమెన్ – ఫ్రీ స్టైల్ 3 విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వచ్చే నెల డిశంబర్ 2,3 తేదీలలో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయికుస్తీ పోటీలకు ప్రతి కేట గిరి నుండి ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలను ఎంపిక చేయనున్నటు ప్రదానకార్యదర్శి వి. రాబర్ట్ తెలిపారు. ఈ పోటీలలోపాల్గొనేవారు ఆధార్ కార్డ్ మరియు 3 ఫొటోలతోరెజ్లింగ్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్బరాయుడును సంప్రదించాలని తెలిపారు.వివరములకు 9966869159 ,9676095979 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.



సూర్య www.suryaa.com
ఆదివారం | 23 నవంబరు 2025

# జుర్రేరు వాగు ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్స్ పనులకు శ్రీకారం

**-పూజలు నిర్వహించి పనులు ప్రారంభించిన మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లి మేజర్ న్యూస్ :** బనగానపల్లెలోని జుర్రేరు వాగు వరద రక్షణ కట్టలు (ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్స్) పనులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జుర్రేరు వాగుకు ఇరువైపులా ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్స్ నిర్మాణానికి రూ.6.90 కోట్లు " డిఎంఎఫ్ గ్రాంట్ నిధులు మంజూరు చేయడం ద్వారా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వరదలు, భారీ వర్షాలు కురిసే సమయంలో ఫ్లాష్ ఫ్లడ్, వరద ముప్పు నుంచి బనగానపల్లె పట్టణాన్ని శాశ్వతంగా రక్షించడమే ప్రధాన లక్ష్యం అన్నారు.ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదనీరు పట్టణంలోకి ప్రవేశించడాన్ని నివారించేందుకు కృషి చేస్తున్నామన్నారు.వాగు ఆక్రమణలను పూర్తిగా అరికట్టేందుకు, సురక్షితమైన డ్రైనేజీ వ్యవస్థ స్థాపనకు ఈ పనులు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఎస్ ఆర్ బి సి బ్రిడ్జి నుండి పాత బస్టాండ్ వరకు దాదాపుగా 1250 మీటర్ల పొడవున ఇరువైపులా కట్ట నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణం శాశ్వతంగా ఉండేలా ఇరువైపులా మట్టి కట్టలు, రాయి రివెట్మెంట్ పనులు చేపట్టడంతోపాటు 8 నెలల కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాం అని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేసే విధంగా రూపకల్పన చేస్తున్నాం అన్నారు. కట్టలు పూర్తయితే భవిష్యత్తులో 52 వేల క్యూసెక్కుల వరదనీటి ప్రవాహాన్ని పట్టణం నుండి దూరంగా మళ్లించే సామర్థ్యం కలిగి ఉండేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంది అన్నారు. వాగు ఇరువైపులా అంతర్గత సిమెంట్ కాంక్రీట్ డ్రైన్స్ దాదాపు


భూమి పూజ చేస్తున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ఇప్పటికే పూర్తయిన నేపథ్యంలో పట్టణ డ్రైనేజ్ నీరు వాగులో కలవకుండ నిరోధించేందుకు కట్టలు మరియు డ్రైనేజ్ వ్యవస్థ కీలకమని తద్వారా పట్టణ పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు.

# రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మెన్ గా కామార్తి మిన్నప్ప

**-విధేయతకే పట్టం**
**-మిన్నప్ప పేరును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ**
**-హర్షం వ్యక్తం చేసిన చేనేతపురి ప్రజలు, టీడీపీ నాయకులు**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చేనేతపురి ఎమ్మిగనూరుకు రాష్ట్ర కుర్ని కరికాలభక్తుల కార్పొరేషన్ చైర్మన్ నియామకం అందిరావడంతో రెండో మారు వరంగా లభించింది. గత ప్రభుత్వం పాలనలో బుట్టా శారమ్మ ఎమ్మిగనూరు నుండి నియమితులైన విషయం తెలిసిందే.. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే బీవీ కూటమి పాలకులను ఒప్పించారు. 22 ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ఎమ్మెల్యే బీవీ విధేయుడిగా కొనసాగుతున్న చేనేత కుటుంబానికి చెందిన కామార్తి మిన్నప్పను రాష్ట్ర కుర్ని, కరికాలభక్తుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కామార్తి మిన్నప్ప ఎమ్మిగనూరు పట్టణంలోని 30వ వార్డులో నివాసం ఉంటూ.. చేనేత కార్మికుడిగా వృత్తిని కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. 2003లో టీడీపీలో చేరి మొదటగా వార్డు ప్రధాన కార్యదర్శిగా, పట్టణ కమిటీలో సెక్రెటరీగా, క్లస్టర్ ఇంచార్జిగా, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులుగా, జిల్లా బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ ఏకంగా రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ స్థాయికి ఎదిగారు. చేనేతపురికి చెందిన మిన్నప్ప నియామకం పట్ల చేనేతలు కళాకారులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఒక సామాన్య చేనేత కార్మికుడిగా ఉన్న తనకు రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించడం పట్ల కామార్తి మిన్నప్ప ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాపర్టీ కేసులు ఛేదించి రికవరీలు బాగా చేయాలి

**ః– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ప్రాపర్టీ కేసులు చేధించి, రికవరీల శాతాలను బాగా పెంచాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లాలోని పోలీసు అధికారులకు తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్‌ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిల్లో ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, గుంతలు, మలుపులు ఉన్న చోట రోడ్డు ప్రమాదాలు జరిగే


ఎస్పీ నుండి ప్రశంసపత్రం అందుకుంటున్న సిఐ విక్రమసింహ

అవకాశం ఉందని వాటిని గుర్తించి మరమత్తులు చేయించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే ఓవర్ లోడింగ్ వాహనాలను వెంటనే నిలిపి వేయాలన్నారు. క్రైం పార్టీ పోలీసులు కూడా బాగా పని చేయాలన్నారు. అలాగే వయసు పైబడిన కొందరు రౌడీషీటర్లపై రౌడీషీట్‌లను తొలగించాలని విన్నవించడం జరిగిందన్నారు. నేడు భారత్ బంద్ ప్రకటించిన సందర్భంగా పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ ఎన్‌కౌంటర్‌పై కర్నూలు కలెక్టరేట్ దగ్గర


పాల్గొన్న అధికారులు

ర్యాలీలో పాల్గొన్న వారి పూర్తి వివరాలను సేకరించాలని అడిషనల్ ఎస్పీకి సూచించారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బందికి ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ప్రశంసపత్రాలను అందచేశారు. ఈ నేర సమీక్షలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# బిఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధం ఉన్న సొంత భవనాలు లేని బిఈడి కళాశాలలను రద్దు చేయాలని బిసి సంఘం యువజన విభాగం ఆద్వర్యంలో శనివారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఎన్‌సిటిఈ నిబంధనలకు విరుద్దంగా సొంత భవనాలు లేకుండా నడుపుతున్న బిఈడి కళాశాలలను అఫీలియేషన్‌ను రద్దు చేయాలని, యూనివర్సిటీ అధికారులు అక్రమ బిఈడి కళాశాలకు వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు బిఈడి కళాశాలలు మరియు యూనివర్సిటీ రిజిస్టర్‌తో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడుతున్నారని వారన్నారు. ఈ విషయమై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టి పెట్టి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# శ్రీసత్యసాయిబాబా శత జయంతోత్సవాలను నిర్వహించండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**


కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా ఉన్నతాధికారులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లాస్థాయిలో శ్రీసత్యసాయి సేవా సంఘాల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించిన ఈ ఉత్సవాల్లో ప్రజలు పాల్గొని భక్తి, సేవామయ వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో భక్తి, సేవా భావనలు మరింత పెంపొందించేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. రైతుల అభ్యున్నతికి దోహదపడే మీ కోసం రైతన్న కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాలు, మీ కోసం రైతన్న వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి దిశగా మార్పును తీసుకుని రావాలన్నారు.

# రేపు కర్నూలుకు కాంగ్రెస్ కేంద్ర కమిటీ రాక

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో జిల్లా అధ్యక్షులను ఎన్నుకునేందుకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సోమవారం(రేపు) కర్నూలు జిల్లాకు విచ్చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు తెలిపారు. జాతీయ అగ్ర నాయకులైన రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖార్గే, ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్రంలోని జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు కర్నూలుకు విచ్చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా కేంద్ర కమిటీ సభ్యులు హెచ్‌సి యోగేష్ జీ, సాకే శంకర్, సొంటి నాగరాజు, సూర్య నాయక్ నలుగురు బృందం కర్నూలుకు వచ్చి సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఆ నివేదికను అధిష్టానంకు సమర్పిస్తారన్నారు. వారి సర్వే ద్వారా అర్హులైన వారిని అధిష్టానం ఎన్నుకోవడం జరుగుతుందని ఆసక్తి కలిగి పార్టీ పటిష్టత కోసం పని చేయాలనుకున్న వారు దరఖాస్తులను కేంద్ర కమిటీకి అందచేయాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ కమిటీ సోమవారం నుండి అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి అనంతరం అదేరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో గొడవ..కండక్టర్ డ్రైవర్ పై దాడి

**కర్నూల్ క్రైమ్ మెజర్ న్యూస్ :** ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న ఓ మహిళను ఆర్టీసీ బస్సులో కండక్టర్ చేయి తగిలాడని గొడవ పడగా లెక్చరర్ కుమారుడు అతని స్నేహితులు వచ్చి కండక్టర్ డ్రైవర్ పై దాడి చేసిన సంఘటన కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో డోన్లో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఓ మహిళ బస్సు ఎక్కి కర్నూలుకి బయలుదేరింది. అయితే అక్కడ కండక్టరు రద్దీ ఎక్కువ ఉండడంతో కొద్దిగా జరగమని ఆ మహిళ చేతిపై టచ్ చేయడంతో నన్ను టచ్ చేస్తావా అని కండక్టర్ పై గొడవకు దిగింది. కండక్టర్ మాత్రం నేను ఉద్దేశపూర్వకంగా తగలలేదని బస్సులో రద్దీ ఎక్కువగా ఉండడంతో ఇబ్బందికరంగా ఉన్నందుకే పక్కకు జరగమని చెప్పానని తెలిపారు. ఈ గొడవ విషయం ఆ మహిళా లెక్చరర్ కర్నూల్‌లో ఉన్న తన కుమారుడికి ఫోన్ చేసి కండక్టర్ తనపై దురుసుగా ప్రవర్తించాడని చెప్పడంతో కుమారుడు తన తోటి స్నేహితులతో కలిసి కారులో వచ్చి గుత్తి పెట్రోల్ బంకు వద్ద బస్సు కు అడ్డంగా కారుని నిలిపి కండక్టర్, డ్రైవర్ పై దాడి చేయడమే కాకుండా బస్సు కూడా రాళ్లతో దాడి చేసి డ్రైవర్ కండక్టర్లను గాయపరిచారు దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురై అక్కడే దిగి వెళ్లిపోయారు.ఈ విషయాన్ని స్థానిక నాలుగో పట్టణ పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి సమాచారం తెలుసుకొని ఇరువర్గాల వారిని స్టేషన్ కి పిలిపించారు. ఒకరిపై ఒకరు స్టేషన్ కొచ్చి ఫిర్యాదు చేసుకున్నారు వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గోపినాథ్ తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తాలుక సిఐ తేజామూర్తి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం తాలుక పోలీసులు తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగకుండా గస్తీతో నిఘాను పటిష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచినా, ఇసుక అక్రమంగా రవాణా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నది నుండి ఇసుక అక్రమ రవాణా చేయకుండా గస్తీ పోలీసులు పరిశీలించారన్నారు. ఇసుకను అక్రమంగా రవాణా చేయడం, ఇసుకను అక్రమంగా నిల్వ చేయడం నేరమని, అనుమతులు లేకుండా ఇసుకను తోడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


నదివద్ద గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు